


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 3 ఫిబ్రవరి 2025 పేజీలు 8


## శివారుకు తాగునీటి
# సమస్య తప్పదా..?

- ఎండకాలం సమీపిస్తుండడంతో ఆందోళనలో జనం
- సిటీ శివారు ప్రాంతాలను భయపెడుతున్న తాగునీటి, లోప్రెజర్ సమస్య
- హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్‌లలో ఇంకా పాత పైప్‌లైన్లే
- శిథిలావస్థలో ఉన్న పైప్‌లైన్లతో నిత్యం లీకేజీల బెడద
- కనిపించని సమ్మర్ యాక్షన్ ప్లాన్





హయత్ నగర్, మేజర్ న్యూస్ః వేసవి సమీపిస్తున్నది. ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎండలు షురూ అయ్యాయి. దీంతో సిటీ శివారు ప్రాంతాల ప్రజల్లో నీటి సమస్య ఆందోళన కలిగిస్తున్నది. ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ఎండకాలం వచ్చిందంటే చాలా ఆయా కాలనీల్లో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. పలుచోట్ల నీరు రాకపోవడం, మరికొన్ని చోట్ల లోప్రెజర్ సమస్య ఎక్కువగా ఉన్నది. మరోవైపు కొన్ని ఏండ్ల క్రితం వేసిన పైప్‌లైన్లు కావడంతో మిషన్ భగీరథ నీటి సరఫరాకు అడ్డంకిగా మారుతోంది. పైప్‌లైన్ల లీకేజీలతో నిత్యం ఎక్కడో ఓ చోట రోడ్లపై నీరు ప్రవహిస్తూనే ఉంది. కాగా, ఇప్పటికీ మిగతా 2లో

## కేంద్ర బడ్జెట్‌లో
# తెలంగాణకు అన్యాయం
### కాంగ్రెస్ నిరసన



అమీర్ పేట,మేజర్ న్యూస్:కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క,శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. సనత్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కోటా నీలిమ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రులు తెలంగాణకు రావాలంటే ముందుగా రాజీనామా చేయాలని,లేకపోతే ప్రజాగ్రహం ఎదుర్కోవాల్సి ఉంటుందని డాక్టర్ కోటా నీలిమ అన్నారు. బీజేపీ నేతలు తెలంగాణ ప్రజలను తక్కువ అంచనా వేయడం కాంగ్రెస్ సహించదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

## డివిజన్‌లో అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా
# పనులను పూర్తి చేస్తాం
**జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేస్ –2, ఎల్లా రెడ్డి కాలనీలో రూ. 47 లక్షలతో నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్డును జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బొమ్మల గుడి రోడ్డు నుంచి ఎల్లారెడ్డి కాలనీ, పవనగిరి కాలనీ ఫేస్ –2, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్ –2, కే. వీ.ఎన్ రెడ్డి నగర్ కాలనీకి సులభంగా వెళ్లే మార్గంగా ఎన్నో సంవత్సరం నుంచి పెండింగ్లో ఉన్న సి.సి రోడ్డును పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కాలనీ సంక్షేమ సభ్యులు కూడా శాలువాతో సత్కరించి హృాదయపూర్వక కృాతజ్ఞతలు కార్పొరేటర్ కి తెలిపారు. రోడ్ నెంబర్ 11, మిగిలి ఉన్న రోడ్లను రెండు నెలలు పూర్తి చేస్తానని, పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్ ను కూడా శాంక్షన్ చేయిస్తానని చెప్పారు. మిగిలి ఉన్న సమస్యలను దశలవారీగా కృాషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కృాష్ణ గౌడ్, నరసింహా, వేణు గోపాల్ రెడ్డి, రామ్ గోపాల్, సత్యనారాయణ, వెంకటేష్, పవన్, సందీప్ రెడ్డి, బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, కోటయ్య, సాయిరామ్ గౌడ్, రమేష్ చారి, గుండు యాదగిరి గౌడ్, పారంద సాయి తదితరాలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆర్థిక చేయూత
**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు మెరుగైన వైద్య చికిత్స పొందేందుకు వీలుగా సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక చేయూత అందచేస్తున్నారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు తెలిపారు. మల్కాజిగిరికి చెందిన నరహరి గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మైనంపల్లి, మెరుగైన వైద్య చికిత్స కోసం బాధితుని చేత సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేయించి, రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎంఆర్ఎఫ్ కింద బాధితుడికి రూ 60 వేలు మంజూరు చేశారు. సంబంధిత చెక్ ను ఆదివారం ఆయన కొంపల్లిలోని తన నివా సంలో లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీనిని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాల ని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జీఎన్ వీ సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, పీవీ సత్య నారాయణ, చంద్రశేఖర్, పార్థసారథి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శివారుకు తాగునీటి సమస్య తప్పదా..?

**మొదటి పేజి తరువాయి** :నీటిపారుదల శాఖ అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు రెడీ కాకపోవడంతో ఈసారి కూడా తాగునీటి సమస్య తప్పదా అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శివారులో నీటి సమస్య, లోప్రెజర్ ప్రాబ్లెమ్.. హైదరాబాద్ మహానగర శివారు ప్రాంతం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో నిత్యం మొదలయ్యేది నీటి సరఫరాలో లోప్రెజర్ ప్రాబ్లెమ్ మొదటిది. దీని కోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు మొరపెట్టుకున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇంతకంటే ఎక్కువ సమస్య పలు కాలనీలకు నీటి సరఫరా సరిగా లేకపోడమనే చెప్పాలి. ఆయా డివిజన్లలో పలు కాలనీలకు నీటి సమస్య మేజర్ కాగా, స్థానికంగా బోరు నీటినే తాగాల్సిన పరిస్థితి నెలకొంటున్నదని ప్రజలు అంటున్నారు. మరికొన్ని చోట్ల నీటి సరఫరా సరిగా లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. **లీకేజీల బెడద..** ఆయా డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో ఎన్నో ఏండ్ల క్రితం వేసిన పాత పైప్‌లైన్లే ఉండడంతో మిషన్ భగీరథ నీటి సరఫరాకు లీకేజీల బెడద తప్పడం లేదు. నిత్యం ఏదో ఒక కాలనీలో తాగునీరు రోడ్లపై పారుతూ చెరువులను తలపిస్తున్నాయి. గతంలో ఈ సమస్యపై ఆయా కాలనీల ప్రజలు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఈ సమస్యతో మరమ్మతుల పేరిట రెండు, మూడు రోజుల వరకు నీటి సరఫరా నిలిపవేస్తున్నట్లు అధికారులు ప్రకటించక తప్పడం లేదు. నిత్యం మరమ్మతుల పేరిట అధికారులు ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని, శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**మొదలవని సమ్మర్ యాక్షన్ ప్లాన్..** మిషన్ భగీరథ కింద తాగునీటి సరఫరాలో లోపాలను గుర్తించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, నాగోల్, మన్సూరాబాద్ డివిజన్లలో ఇంకా యాక్షన్ ప్లాన్ మొదలవలేదనే చెప్పాలి. ఈ సర్వేలో తాగునీటి సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులు, ఇతర సమస్యలను అధికారులు గుర్తించాల్సి ఉంటుంది. కానీ, ఆయా డివిజన్లలో ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించలేదని, సమస్యలను గుర్తించడంలో ఆఫీసర్లు నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై హయత్ నగర్ ఏఈ రాజును వివరణ కోరగా, ఇప్పటి వరకు అపార్ట్‌మెంట్ల వారితో సమావేశాలు నిర్వహించామని, రెయిన్ వాటర్‌ను కాపాడుకునేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించామని చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం చేసిందని కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



హయత్ నగర్, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బిజెపి పార్టీకి 8 మందిని ఎంపీలను గెలిపించిన కృాఎతజ్ఞత లేకుండా బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు చేయకపోవడం దురదృాఎష్టకరమని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. ఆయన ఆదేశానుసారం ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపిస్తే వారు తెలంగాణ రాష్ట్ర సమస్యలను పక్కనపెట్టి నరేంద్ర మోడీకి బానిసలాగా వ్యవహరించడం సిగ్గుచేటు అని, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి నిధులు వచ్చేలాగా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి నాయకులను ఎక్కడెక్కడ నిర్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సాయిరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దాడి రుత్విక్ రెడ్డి, దాసు మనోజ్ కుమార్, రాము యాదవ్, దుర్గేష్, పలు డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, నేలపాటి రాజేష్, రమణారెడ్డి, పరమేష్ యాదవ్, పలు డివిజన్ ఉపాధ్యక్షులు శివ ,తిరుపతి మరియు యువజన కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు,పిల్లలు ఆత్మ రక్షణ కళలల్లో ప్రావీణ్యం పొందాలి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని కెనరా బ్యాంక్ పార్క్, జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్స్ లో హైదరాబాద్ టైక్వాండో మార్షల్ ఆర్ట్ నిర్వాహకుడు, మాస్టర్ బి.కృాఎష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్, కలర్స్, బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్స్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సికింద్రబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు మీర్ వహాజ్ అలీ ఖాన్ హాజరయ్యారు. శిక్షణ పొందుతున్న 80 మందికి పైగా, కలర్ బెల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. టైక్వాండో రాష్ట్ర కార్యదర్శి మీర్ వహాజ్ అలీ ఖాన్, సర్టిఫికెట్ పొందిన వారిని అభినందించారు.



## మోడీ ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకే లాభం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :: పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ రంగానికే మేలు చేస్తున్నది తప్ప దేశం లోని కోట్లాది పేదలను పట్టించుకోలేదని సిపిఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ పీ.సూర్యం పేర్కొన్నారు.కార్మిక కర్షక సామాన్యులకు మెలుచేసేది కాదన్నారు. వాస్తవ ద్రవ్యోల్బణాన్ని లెక్కిస్తే సంక్షేమరంగ కేటాయిం పులకు పది నుండి పదిహేను శాతం సబ్సిడీలని పెం చాలి. అలా పెంచకపోగా కరెన్సీ రూప ంలో కొన్నిం టికి కోత పెట్టింది.అన్నారు.

లేబర్ కోడ్లు అమలు చేయొద్దన్న కార్మిక సంఘాల విజ్ఞప్తులకు అవకాశం ఇవ్వలేదు. ఉపాధి అవకాశాలు లేవు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి అవకాశం చూపించలేదు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్ల క్రమబద్ధీకరణ చర్యలు లేవు. కోటి మందికి పైగా స్కీం ఉద్యోగ, శ్రామిక వర్గానికి ఉపశమనం లేదు. ఆదివాసీ ప్రజల సమస్యలపై చర్యలు లేవు.

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పి. సూర్యం ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు.

## అన్ని దానాలకెల్ల అన్నదానమే ఎంతో గొప్ప కార్యక్రమం-ఎస్. వేంకటేశం గుప్తా



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో పుణ్య కార్యమని,ఆకలితో ఆలమటించే అలమటించే వారిని మానవత్వంతో స్పందించి, వారి ఆకలిని తీర్చవల్సిన అవసరం ఎంతో ఉందని శ్రీద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్య అన్న సత్రం ట్రస్ట్ ఆర్గనైజింగ్ సెక్రెటరి ఎస్. వేంకటేశం గుప్తా అన్నారు. ఆదివారం కాశీలోని పవిత్ర పుణ్య క్షేతంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘ మాసంలో 140 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పవిత్రమైన మహా కుంభమేళాను దర్శించుకున్న యాత్రికులకు,భక్తులకు కాశీ, అయోధ్యలో 44 రోజులపాటు ఉదయం,మధ్యాహ్నం,రాత్రి అల్పాహారం,అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా 13 పుణ్య క్షేత్రాల్లో అన్నదాన సత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏమ్మెల్సీ దయానంద్ గుప్తా,ఏ. నాగభూషణం,కె. పాండు గుప్తా,జె. శ్రీనివాస్,పి. మల్లికార్జున్, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగూడా లో అనుమతులు లేని నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా ప్రభుత్వ అనుమతులను పక్కనపెట్టి ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. చిలకలగూడాలోని నాగులూరి నర్సింహా పార్క్ వెనకాల వీధిలో పరిమితులు ఒకలాగా నిర్మాణం మరోలాగా నిర్మిస్తున్నారని, స్థానికులు బుధవారం ఫిర్యాదు చేసారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బాలికలే ధీరులు. .!




256 మంది భారతీయ ధీర వనితలు -స్ఫూర్తికాంతుల స్ఫూర్తి వారి పాత్రలను పోషించి ప్రజల మన్ననలు పొందిన విద్యార్థినిలను తెలంగాణ బాలోత్సవం పిల్లలను అభినందనలు తెలిపారుఈ వేడుక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీ లో జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ బాలోత్సవం అద్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతి గౌరవాన్ని నిలిపిన మహనీయుల నే మరవద్దు వీరమాతలు చూపిన మార్గంలో.. బాలికలు వారిని అనుసరించడం వారి స్ఫూర్తి ని పొందినారని అన్నారు ఆడ పిల్లలంటే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు మార్పు కు నాంది నీలోనే ఉందని ఆలోచించేలా..చేసిందని అన్నారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## శాసనమండలి చైర్మన్‌కు శుభాకాంక్షలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఫిల్మ్ నగర్ లోని ఆయన నివాసంలో ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా అభిమానులు, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి, తినిపించి శుభాకాంక్షలు తినిపించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పరమేశ్వర కాలనీ అధ్యక్షుడు సుంకరి వెంకన్న గౌడ్, క్రాంతి గౌడ్, ఉయ్యాల నరేష్ గౌడ్, సుంకరి కిరణ్, ఉపేందర్, అయిత రాజు సాయి, ప్రభాకర్, బోయ సాయి, పాకాల మధు, గుత్తా తరుణ్, తదితరులు పాల్గొన్నారు.




కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా ఆదివారం ట్యాంక్ బ్యాండ్ పై అంబేత్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీ లు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్**

# 6న తలపెట్టిన ఇందిరాపార్కు దీక్షను విరమిస్తున్నాం

- పద్మశ్రీ అవార్డ పొందిన మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు
- లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 6న ఇందిరా పార్కు వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన దీక్షను విరమిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డును ప్రకటించినందుకు హర్ష వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మాదిగ జాతికి పిలువునిచారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో కోర్ కమిటీ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీనియర్ మాదిగ రాజకీయ వేత్త, మాదిగ పెద్ద మోత్కుపల్లి నరసింహులు సూచన మేరకు లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలియజేశారు. వర్గీకరణ ఫలితం సుప్రీంకోర్టుకు దక్కుతుంది తప్ప ఏ రాజకీయ పార్టీది కాదని చెప్పారు. వర్గీకరణలో మొదటి ఫలితాలు డక్కల, సింధు బేడ బుడగ కులాలకు దక్కాలని చెప్పారు. ఏకసభ్య కమిషన్కు తాము ఇదే విషయాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. మాల మేధావులు వర్గీకరణను విమర్శించవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో మధు మాదిగ, రమేష్ మాదిగ, యాకయ్య మాదిగ ,లక్ష్మీ మాదిగ, కృష్ణ మాదిగ, అంజన్న మాదిగ, అంజయ్య మాదిగ ,శాంతి కిరణ్, కొల్లూరు వెంకట్ ,వరిగడ్డి చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ : పీడీఎస్యు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండుసున్నా. ఇచ్చారని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన నిధులు గుండుసున్నా అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ.డీ.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆరోపించింది. ఈ కేటాయింపులు పూర్తిగా తెలంగాణ రాష్ట్రం పై, కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వివక్షకు నిదర్శనమని, కేద్రం ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల 345 కోట్ల బడ్జెట్ లో విద్యారంగానికి 2.53% (1,28,650 కోట్లు) మాత్రమే కేటాయించి ప్రభుత్వ విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేశారని కేంద్ర కమిటీ విమర్శించింది. పాఠశాల విద్యకు 78,572 కోట్లు, సైన్స్, టెక్నాలజీ రంగాల అభివృద్ధికి, ఆవిష్కరణల కోసం 20,000 కోట్లు, ఉన్నత విద్యకు 50077 నామ మాత్రాంగా కేటాయించి కేంద్రం చేతులు దులువుకుందన్నారు. బడ్జెట్ కేటాయింపులను పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో కొత్తగా ఐఐటి ,ఐఐఎం, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసి మరిచిందని గుర్తు చేసారు. రాష్ట్రంలో కొత్తగా ఒక్క రిసెర్చ్ సెంటర్ ను సైతం కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.విశ్వ విద్యాలయాల అభివృద్ధికి సరైన కేటాయింపులు చేయకుండా, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ (ఐకేఎస్) జ్ఞాన వేద విద్య(నకిలీ సైన్స్ మరియు సంఘ్ సంస్కరణలకు), అధిక నిధులు కేటాయించిందని, ఇది ముమ్మాటికీ ఆరెస్సెస్ సైద్ధాంతిక ఎత్తుగడలో భాగమే అని భావిస్తున్నామన్నారు . బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వికసిత్ భారత్, పేదరికం నిర్మూలనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రకటించి బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. వరుసగా రెండుసార్లు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయించింది గుండు సున్నే. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎమ్మెల్యేలు,ఎనిమిది మంది ఎంపీ లు ,ఒక్క ఎమ్మెల్సీ , ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి రూపాయి తీసుకురాలేదు.తెలంగాణ సమాజం దీన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాము. విద్య రంగానికి అరకొరా నిధులను కేటాయించడాన్ని నిరసిస్తూ రేవు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలువునిస్తున్నామని తెలియజేస్తున్నా మని ఎస్.వి.శ్రీకాంత్ , రాష్ట్ర అధ్యక్షులు,పొడపంగి నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు.

## మానవతా పరిమళాలు విరబూసిన కవన కుసుమాలు పుస్తకావిష్కరణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కుటుంబ వ్యవస్థ విలువలు, మానవ సంబంధాల మాధుర్యాలను పునస్మరిస్తూ కవితా కుసుమాలతో కూర్చిన కవితా సంపుటి కవన కుసుమాలని ప్రముఖ కవి, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయ సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం గుండవరపు హనుమంతరావు కళావేదిక త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సాహిత్య సభకు హాజరై డాక్టర్ అన్నమరాజు సుమాల్య రచించిన కవన కుసుమాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రకృతి ఆరాధన, సామాజిక విలువలతో కూడిన కవితలతో రచించిన కవన కుసుమాలు అలతి పదాలతో కూడి చక్కని భావుకతతో పాఠకులను ఆకట్టుకుంటాయని అన్నారు.పండిత వంశాన్ని వారసత్వంగా పుణికి పుచ్చుకున్న అన్నమరాజు సుమాల్య చక్కని కవిత్వం అందించారని అభినందించారు. విశిష్ట అతిథిగా హాజరైన పద్యభాషి డాక్టర్ రాధశ్రీ మాట్లాడుతూ సుమాల్య గారి కవిత్వం సరళమై, సుబోధకమే అందరి హృా ఎదయాలను అలరిస్తుందని తెలిపారు . ప్రముఖ కవి చౌదూరి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు చౌదూరి నరసింహారావు కవన కుసుమాలు పుస్తకాన్ని సమీక్షించగా కవి, రచయిత లోడె రాములు వేదిక పైకి అతిథులను ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి గంప ఉమాపతి ఆధ్వర్యంలో చౌదూరి నరసింహారావు అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించి కవితలను ఆలపించిన కవులను సర్టిఫికెట్, శాలువా మెమొంటోలతో ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కవులు సాహిత్య అభిమానులు పండితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విష్ణుపురి కాలనీలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో ఆదివారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్యాచ్ వర్క్ పనులను పరిశీ లించారు. ఈ పనులు సాధ్యమైనంత త్వర గా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ వివాదాల్లో ఉన్న ఇళ్ల వల్ల శానిటైజేషన్ సమస్యలు తలెత్తుతున్నా యని, ఎవరు ఊడ్చే వారు లేక చెత్త పేరుకు పోయి అపరిశుభ్రంగా మారి, దోమలకు నిల యంగా మారాయని స్థానికులు తెలిపారు. కాలనీ సభ్యులు, వారి కాంటాక్ట్ నెంబర్స్ తీసుకొని, సంబంధిత కేసులో జీహెచ్ఎంసీ తో కలిసి ఇంప్లెడ్ కావాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మూర్తి, పవన్, రవి, వర్ధని, రాం మోహన్ రావు, సోమయాజులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ ఆర్ఎస్ఎస్, మతోన్మాది.
### మాల మహానాడు జాతీయ జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ.



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : బిజెపి, ఆర్ ఎస్ ఎస్ కనుసన్నల్లో మందకృష్ణ పబ్బం గడువుకుంటూన్నారని, దళితులు, ఆదివాసి సమాజం నాశనం అయినా తన స్వలాభం కోసం దిగజారి ఊడిగం చేస్తున్న ఆయనకు గుణపాఠం తప్పదని మాల మహానాడు, జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీ కృష్ణ ఘాటుగా విమర్శించారు. మోడీ నెత్రుత్వం లోని కేంద్ర సర్కార్, భారత రాజ్యాంగాన్ని మార్చి వేస్తూ,దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆదివాసులను, దళితులను, స్త్రీలను చంపుతూ, మతం పేరుతో, ఆర్ఎస్ఎస్ రాసుకున్న రాజ్యాంగాన్ని, కుంభమేళా అనంతరం ప్రవేశ పెట్టబోతున్న బిజెపితో, మంద కృష్ణ తన స్వార్థం కోసం 30 ఏళ్లుగా అంటగాగుతూ ఎవరేమైనా పర్వాలేదని, తనకు డబ్బు, అవార్డులు, పదవులకోసం ఆరాటపడుతూ, నైతికకంగా దిగారిపోయారని, శ్రీ కృష్ణ ఆరోపించారు. మందకృష్ణ క్రైస్తవ మతం నుంచి పచ్చి,హిందూమతం పేరు చెప్పుకోవడం ఆయనకే చెల్లిందన్నారు. ఆయన అసలు పేరు మంద ఏలీయా అని శ్రీ కృష్ణ గుర్తు చేశారు.



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ కాలనీ లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల వింశ:(20వ) వార్షిక బ్రహ్మోత్సవం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సతీమణి శ్యామల దేవి కుమారుడు పృథ్వి గాంధీ, కోడలు భార్గవి, మనవడు అద్వైత్ గాంధీ, మనవరాలు భ్రమర లు పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ నార్నె శ్రీనివాసరావు, ఈవో సత్యనారాయణ నాయకులు కె ఆర్ కె రాజు, రాగ ప్రసాద్, పోతుల రాజేందర్, శ్రీ హరి, పద్మ , సాంబ శివ రెడ్డి, అప్పిరెడ్డి, కిరణ్ కుమార్, కడియాల శివ ,సుజాత, నిఖిల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, R.R.DISTRICT AT: HAYATHNAGAR
I.A.No. OF 2024
IN
O.S.NO. 800 OF 2024

BETWEEN:
Nenavath Rajli & others ...Petitioners/Plaintiffs
AND
1. The Tahsildhar, abdullapuramet Mandal, R.R.District ...Respondents/Defendants
2. All concerned

To
ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration to declare that the Plaintiffs herein are the absolute Owners and Possessors to the residential plot bearing No. 86 Northern Part , measuring 100 sq.yards or 83.61 sq.mtrs in Survey Nos.285 and 286 situated at Ragannaguda H/o, Turkayamjal village, abdullapuramet Revenue Mandal. Ranga Reddy District. in the SUIT SCHEDULE PROPERTY being the Legal Heirs and Successors of deceased late Nenavath Krishna, 5/0. Nenavath Vasya , who died on on 26.02.2013 at HBL Company, Bhoothpur Village&Mandal, Mahaboobnagar Dist. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 12/02/2025 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Residential plot bearing No. 86 Northern Part , measuring 100 sq.yards or 83.61 sq.mtrs in Survey Nos.285 and 286 situated at Ragannaguda H/o, Turkayamjal village, (old Hayathnagar) new abdullapuramet Revenue Mandal. Ranga Reddy District. Sale Deed bearing documents No.265/2013 Dated 09-01-2013 of sub-registrar office vanasthalipuram , R.R.Dist , is within the jurisdiction and bounded by NORTH : PLOT.N0.85 SOUTH : PLOT.NO. 86 SOUTHERN PART EAST : 30' FTS wide road WEST : Neighbours Land

(BY ORDER OF COURT)
Sd/- (Madugula Hari Prasad)
K. Geetharani, Advocate, Hyderabad.
Counsel for the Plaintiffs

**IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S.No.757 of 2024**

**BETWEEN:**
1. Smt.Punyamurthula Satya Saraswati, W/o.V.G.Krishna Rao, Aged about 77 years, Occ: House wife, R/o. H.No.16-11-16/H, Malakpet, Near Temple Complex, Sripuram , Amberpet, Hyderabad, Telangana-500036.
2. Shri.P.Suryanarayanamurthy, S/o. Punyamurthula V.G.Krishna Rao, Aged about 56 years, Occ: Employee, R/o. Plot No. 154, Sripuram Colony, Malakpet, Amberpet, Hyderabad, Telangana-500036.
Presently Residing: 22121, Phonix Court, Formington Hills MI-48336 (United States of America), Represented by His GPA Holder Shri. Punyamurthula Srinivas, S/o. Punyamurthula V.G.Krishna Rao, Aged about 51 years, Occ: Employee, R/o. Plot No. 154, Sripuram Colony, Near Community Hall, Malakpet, Hyderabad, Telangana-500036.
3. Punyamurthula Viswanath, S/o. Punyamurthula V.G.Krishna Rao, Aged about 54 years, Occ: Self Employed, R/o. 1404, Emrald My Home Jewel, Madinaguda, Miyapur, Hyderabad, Telangana-500049.
4. Shri. Punyamurthula Srinivas, S/o. Punyamurthula V.G.Krishna Rao, Aged about 51 years, Occ: Employee, R/o. Plot No. 154, Sripuram Colony, Near Community Hall, Malakpet, Hyderabad, Telangana-500036.

**....Plaintiffs**

1.The Mandal Revenue Officer Amberpet, Hyderabad.
**2.All Concerned ...Defendants**

Take notice that the above named plaintiffs have filed the above said case for declaring them as legal heirs of Late Sri.Late.Punyamurthula V.G.Krishna Rao, S/o.Late Sri.P.Suryanarayana Murthy in respect of suit schedule property. Anyone has any objection over the subject matter they can approach the above-mentioned court with all documentary evidence on 27-02-2025 at 10.30 a.m., failing which the Hon'ble Court will proceed with the case and no further claims/ objections will be entertained thereafter.

**Suit schedule property:** All that piece or parcel of land together with superstructure thereon bearing Plot No.154 in the layout of Srinivasa Government Employee Coop.Housing Society Ltd situated at Teegalaguda, H.No.16-11-16/H and admeasuring 184 out of 284 Sq. Yards or 153.84 out of 237.42 Sq. mtrs. With Registered at SRO. Azampura Vide Sale Deed Doc.No.2273/1973 dt.22.09.1973., **bounded by: North :** Plot No.155, **South :** 40' Road, **East:** 40' Road, **West:** Plot No. 153.

**NOTICE ISSUED AS PER THE ORDERS OF HON'BLE COURT, DATED 27.12.2024**

**Sd/-., NAVEEN MANE**
Counsel for Plaintiffs
H.No.16-11-16/N/103,West PrashnatNagar, Moosrambagh,Malkpet,Hyderabad-36.
**Cell : 9030122123**


# ఘనంగా వనస్థలిపురం శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

## • ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు • లక్ష్యాలను ఛేధించడానికి స్ఫూర్తి దాయకం శ్రీ చైతన్య విద్యా సంస్థలు • శ్రీ చైతన్య వనస్థలిపురం వార్షికోత్సవ సంబురాలలో వక్తలు




వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ చైతన్య పాఠశాల వనస్థలిపురం వారి 10 వ వార్షికోత్సవ సంబరాలు శనివారం యం.ఈ రెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథులుగా ఛీఫ్ సైంటిస్ట్ డాక్టార్ శ్రీధర్, ఎంబిబిఎస్ ఎండి వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ డా. అఖిల్ దేవసాని, శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.యం టి. సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జోనల్ కో ఆర్డినేటర్స్ పుల్లారావు, జితేందర్, రఘువంశీ, ప్రీ ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్స్ కామేశ్వరి, సోమేశ్వరి, ప్రీతి శ్రీనివాస్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డి. మల్లేష్, ఏ.ఓ మల్లేష్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ దుర్గా, ప్రైమరీ ఇన్ ఛార్జ్ స్రవంతిలు పాల్గొని కార్యక్రమ నిర్వహణకు కృషి చేశారు. వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు భావితరాల సైంటిస్టులకు, ఇంజనీర్లకు, మేధావులకు బాటలు వేసిన విద్యా సంస్థ అంటు కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఛేదించడానికి కావాల్సిన స్ఫూర్తి దాయక సందేశాన్ని ఆయన అందించారు. అఖిల్ దేవసాని మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలే తాను డాక్టర్‌గా ఎదగడానికి పునాది వేశాయని చెప్తూ విశ్వవిద్యాలయంలో డాక్టర్‌గా ఎదగడానికి ఉత్తమ ఫలితాలను సాధించడానికి మార్గదర్శకంగా నిలిచే సంస్థ శ్రీ చైతన్య అంటు కొనియాడారు. శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోనల్ ఇన్‌ఛార్జ టి. సతీష్ మట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు నూతనమైన విద్యా విధానాలను అనుసరిస్తు విద్యార్ధులు మంచి విద్యను నేర్చుకోవడానికి భవిష్యత్తులో వారి లక్ష్యాల్ని నెరవేర్చుకోవడానికి తగిన విధమైన ప్రణాళికలను రూపొందిస్తు ఎప్పటికపుడు ప్రతి విధ్యార్ధిని ఉత్తమ విద్యార్ధిగా తీర్చిదిద్దే దశలో తమ విద్యా సంస్థ పని చేస్నున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంస్థ ద్వారా వేలాది మంది విద్యార్ధులు ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, సైంటిస్టులుగా ఎదగారని అదే లక్ష్యంగా శ్రీ చైతన్య విద్యా సంస్థలు పని చేస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య వనస్థలిపురం వందికి 100 శాతం ఫలితాలను సాధిస్తు ప్రతి సంవత్సరం మొదటి స్ధానంలో ఉంటుందని చెప్తు జోనల్ కో ఆర్డినేటర్స్ ఆర్ఐలు విధ్యార్ధులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధులకు బహుమతులను బహుకరించారు. విద్యార్ధుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే రామాయణాన్ని చక్కటి నృత్య ప్రదర్శనతో అందరిని ఆకర్షింప చేశాయి. స్త్రీల ప్రాధాన్యతను తెలియజేస్తు నేటి కాలంలో స్త్రీలపై జరిగే అరాచకాలను అరికట్టే విధంగా చక్కటి ప్రదర్శన చేశారు. సామాజిక చైతన్యము ఆధునిక ధోరణిలో కలిగించే అనేకమైనటువంటి అంశాలను కళాత్మకమైన దృశ్య నృత్య రూపకాల ద్వారా తమ ఆట పాటలతో అలరింప చేశారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్ధులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కార్యక్రమం నిర్వాహకులైన వనస్థలిపురం శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్, ఏవో మల్లేష్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జ్ రమేష్, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ దుర్గా, ప్రైమరీ ఇన్‌చార్జ్ స్రవంతి, అధ్యాపక బృందం దిగ్విజయంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు.

# సి.ఏ.టి. చైర్మన్ వెంకటరమణను సత్కరించిన క్యాతం రాధాకృష్ణ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్న్యూస్ః మార్కెట్‌లో రైతులు,వ్యాపారులకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తనవంతు అహర్నిశలు పాటుపడుతున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్(సి.ఏ.టి.) చైర్మన్ చేగురి వెంకటరమణ అన్నారు. సి.ఏ.టి.చైర్మన్‌గా ఏడాది కాలం పూర్తి అయిన నేపథ్యంలో ఆయనకు ప్రథమ వార్షికోత్సవ అభినందన సభను నిర్వహించి,ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ ,కొండల్ సాయికృప,బాలాజీ క్యాతం, ఈశ్వరయ్య,క్యాతం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో చైర్మన్ వెంకటరమణను శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభివందనలు తెలియజేశారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ అగ్రి వ్యాపార రంగం అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టిని సాధించడమే తన కర్తవ్యంగా పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి, రైతులకు,వ్యాపారులకు అండగా నిలుస్తానన్నారు. సామాజీక సేవా కార్యక్రమాల్లో భాగంగా బాస్ అనాధ చిన్నారలను అక్కున చేర్చుకుని వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి. రాజు,కోశాధికారి కె. వాసు,గౌరవ సలహాదారులు కట్ట మల్లేశం,దేవర రాజేశ్వర్,డి. రఘు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సోసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనరేట్ సి.సి.ఎస్. బిల్డింగ్‌లోని ఐదవ అంతస్థులోగల ఆడిటోరియంలో "హైదరాబాద్ సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సోసైటీ లిమిటెడ్" ఆధ్వర్యంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,నగర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,సోసైటీ కార్యదర్శి నల్లా శంకర్‌రెడ్డిల సమక్షంలో పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాల్గొన్నారు. 31వ తేది జనవరి నెలలో నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన వారిలో ఎస్.ఐ.లు 8 మంది,ఎ.ఎస్.ఐ.లు 9 మంది, ఏ.ఆర్.ఎస్.ఐ.లు ఇద్దరు,హెడ్ కానిస్టేబుళ్లు ఐదుగురు,ఆ.ర్.హెచ్.సి.లు ఒకరుకల్పి మొత్తం 25 మంది పదవి విరమణ గావించారు. ఈ సందర్భంగా పదవి విరమణ గావించిన వారందరిని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా వారికి పూలమాలవేసి శాలువాకప్పి,రిటైర్‌మెంట్ బెనిఫిట్‌కు సంబంధించిన పత్రాలను అందజేసి, ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారందరిని వారి ఇళ్ళకు పోలీస్ వాహనాల్లో క్షేమంగా ఇంటికి చే ర్చడం జరిగిందని కమీషనర్ సి.వి.ఆనంద్,సోసైటీ సెక్రెటరి నల్లా శంకర్‌రెడ్డిలు తెలిపారు. పదవి విరమణ కార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి నల్లా శంకర్‌రెడ్డి,సోసైటీ జాయింట్ సెక్రెటరి సి. నవీన్‌కుమార్,కోశాధికారి జి.ఎం.ఎస్.విక్టర్,సోసైటీ డైరెక్టర్లు ఎ.ఎస్.డి. శాంతి,మామిడి కేశవ్,పి.వినీత్,సభ్యులు కె. జనార్ధన్‌రెడ్డి, కె. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బిటిబి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : బుద్ధా టివి బ్రాడ్ (బిటిబి) కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఐదో వసంతంలోకి అడుగుపెడుతున్న నందర్భంగా సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్-2025 ను చైర్మన్ నతీశెడ్డి, సిఇఒ దుర్గారెడ్డిసోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆవిష్కరించారు. తమ బిటిబి చానల్ త్వరలోనే శాటిలైట్ గ మారనున్నదని వారు తెలిపారు.నిష్ణాతులైన జర్నలిస్టులను తయారు చేయడం తమ ఉద్దేశమన్నారు. దీనిలో భాగంగా బుద్ధా టివి బ్రాడ్ (బిటిబి) కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జర్నలిజంలో శిక్షణ తరగతులనునిర్వహిస్తూ సర్టిఫికెట్లను ప్రధానంచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నంస్థ రాష్ట్ర ఇడి వీరేశ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీనివాస్, నేషనల్ పిఆర్ డైరెక్టర్ గంటా స్వామి, ఉమన్ వింగ్ డైరెక్టర్ కల్పనా రెడ్డి, రాష్ట్ర గంగయ్య, ఎపి ఇన్చార్జి పవన్ తదితరులుపాల్గొన్నారు.

# శక్తినగర్ కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

## కార్పోరేటర్ రాగులకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ శక్తినగర్ కాలనీలో కరెంటు నెలకొన్న కరెంటు సమస్య పరిష్కారం కోసం కాలనీ వాసుల కోరిక మేరకు కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ అబ్బనగోని అజయ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎండి ఖాదర్, కె.కిష్టయ్య, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, మహాలింగం, రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, పొడిసెట్టి సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, రామ్‌రెడ్డి,, మద్ది సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయంపై కాంగ్రెస్ నేతల ధర్నా

## హాజరైన పాతబస్తీ కాంగ్రెస్ నేతలు



చార్మినార్, మేజర్ న్యూస్: కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ నేతలు ధర్నా చేపట్టారు. పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపులో భాగంగా బషీర్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో బహదూర్పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకాత్పురా నియోజికవర్గాల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వాలి ఉల్లాహ్ సమీర్ తో కలిసి ఈ ధర్నా కార్యక్రమంలో బహదూర్పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకాత్పురా నియోజకవర్గాల ఇంచార్జిలు పులిపాటి రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, బోయ నగేష్, రవి రాజ్ తో పాటు పాత బస్తి నాయకులూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్‌లో బ్రెయిన్ ట్యాప్ ఆధునిక మెదడు ఫిట్నెస్ టెక్నాలజీ ఆవిష్కరణ



బంజారాహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్లో టీ హబ్లో బ్రెయిన్ ట్యాప్ ఆధ్వర్యంలో అత్యాధునిక మెదడు ఫిట్నెస్ టెక్నాలజీని కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రెయిన్ ట్యాప్ వ్యవస్థాపకుడు, సహ సీఈఓ డాక్టర్ పాట్రిక్ పోర్టర్, సహ వ్యవస్థాపకురాలు, సీఎంఓ సింథియా పోర్టర్, బ్రెయిన్ ట్యాప్ బోర్డు డైరెక్టర్ విషాల్ బైజాల్, చీఫ్ సైన్స్ ఆఫీసర్ డాక్టర్ ఫ్రాన్సిస్కో సిద్రల్, నిర్వాణ న్యూరో ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓ ఛయల్ బైజాల్, బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ హర్షిల్ మౌన్ పాల్గొన్నారు. ఈ టెక్నాలజీ మానసిక స్పష్టతను పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని డాక్టర్ పాట్రిక్ పోర్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ, బ్రెయిన్ ట్యాప్ భారతదేశంలో మానసిక ఆరోగ్యాన్ని, మెదడు సామర్థ్యాన్ని తిరిగి నిర్వచించేందుకు సిద్ధంగా ఉందన్నారు. విశిష్ట అతిథులుగా మాజీ ఐపీఎస్, మాజీ డీజీ (జైలు) వీకే సింగ్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ సుభద్రా జలాలి, అపోలో హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ ఆశిష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ హోలిస్టిక్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కమల ప్రసన్న నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హోలిస్టిక్ హాస్పిటల్ సంస్థ నిరుపేద ప్రజల ఆరోగ్యం మెరుగుపడే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ ఈ సేవలను వినియోగించాలని కోరారు. ఈ మెడికల్ క్యాంప్ లో కార్డియాలజీ 2డి ఈకో, ఈసీజీ, ఐ చెకప్, డెంటల్ చెక్ అప్ ,జనరల్ చెకప్ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేఖర్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా...బీఆర్ఎస్ నేత బుద్ధి నర్సింగ్ రావు బర్త్ డే సెలబ్రేషన్స్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, న్యూ వెంకటేశ్వరనగర్ కాలనీ అధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు తన జన్మదిన వేడుకను బంధు మిత్రులు, శ్రేయోభిలా షులు,బీఆర్ఎస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ నాయ కులు ఆయనను కలిసి పూలబొకే, శాలువా లతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి, వారికి తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యానం ద్, ఉప్రశీ, గౌలికర్ శైలేంధర్, సాధిక్, బాల స్వామి,రాణిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహా కుంభమేళా బయలుదేరి వెళ్లిన జగద్గిరిగుట్ట సగర సంగం ప్రతినిధులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం ప్రతినిధుల బ్రా ఎందం అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనంతో పాటు మహా కుంభమేళా కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. జగద్గిరిగుట్ట సగర సంగం కార్యాలయం నుండి సాయంత్రం ఐదు గంటలకు బస్సు బయలుదేరి వెళ్లింది. మహా కుంభమేళతో పాటు అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనం, ప్రయాగ్రాజ్, గయా, బుద్ధగయ, వారణాసి, నైమిశరణ్యం, చిత్రకూట్ తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకుని ఈనెల10 వ తేదీన హైదరాబాద్కు చేరుకోనున్నట్లు సగర సంగం ప్రతినిధులు తెలియజేశారు. మహా కుంభమేళాకు బయలుదేరిన వారిలో జగద్గిరిగుట్ట సాగర సంగం స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి.రాంసాగర్, వైస్ చైర్మన్ మోడల రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, (కన్మనూరు) దేశెట్టి గోపాల్ సాగర్, గౌరవ సలహాదారులు ఆస్కానీ కొండయ్య సాగర్, సగర సంగం నాయకులు గౌని ఆంజనేయులు సాగర్, మోడల బాలరాజు సాగర్, ఎం వెంకటరమణాసాగర్, కే శేఖర్ సాగర్, వి ప్రభాకర్ సాగర్, ఎస్ విష్ణు సాగర్, పి బీముడు సాగర్, ఎం. అనిల్ సాగర్, జి శ్రీనివాస్ సాగర్, గౌని సంజమ్మ, ఏ. తిరుపతమ్మ సాగర్, ఏ. లక్ష్మీసాగర్, డిబి సమ్మసాగర్, మోడల రాధా సాగర్ తదితరులు తరలి వెళ్లారు.

# ప్రజా నేత పద్మారావును పరామర్శించిన అంబాల

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మాజీ మంత్రి,మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ఆదివారం పరామర్శిం చారు. గత వారం ఉత్తరాఖండ్ పర్యట నలో గుండే పోటుతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో స్వగృ ఎహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యేను ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాలెల బాలక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లను పెంచాగనే వర్గీకరణ చేయాలి

### ★ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

### ★ఎస్సీ 57 ఎంబిఎస్సి కులాల నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జనాభా దామాషా ప్రకారం దళితులను వర్గీకరించకుండ, ఎంపెరికల్ డేటా ప్రకారం వర్గీకరణ చేయాలని ఎస్సీ 57 ఎంబిఎస్సి కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడు శాతం రిజర్వేషన్లను ప్రత్యేకంగా ఉప కులాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన 57 ఎస్సీ కులాల నేతలతో కలిసి మాట్లాడారు. దశాబ్దాల కాలంగా రిజర్వేషన్లలో ఎంబీఎస్సీకులాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. 15% రిజర్వేషన్లలో మాల మాదిగలే ఇప్పటివరకు లబ్ధి పొందాలని చెప్పారు. రిజర్వేషన్లు పెంచాక వర్గీకరణ చేయాలని కోరారు. 57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాండు, శ్రీనివాస్ ,పరమేష్, దక్కలి అశోక్, చిందు ధనుంజయ్, సంపత్ ,దివాకర్, మల్లేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

# స్వప్నవే ఋవేదో సంగీత మాలపించే...!

### కళారంగానికి 'ఓంకారం' సత్యసంగీత!



ముషీరాబాద్,మేజర్న్యూ : సత్యసంగీత ఇంటర్నేషనల్ సేవా సాంస్కృతిక ఫౌండేషన్-అద్యక్షులు శ్రీంకార్‌రాజు , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభాపురస్కారాల కార్యక్రమాన్ని త్యాగరాయగానసభలో నిర్వహించారు. సంగీత విభావరి నిర్వహించారు. సామాజిక చైతన్యమూర్తులకు , వైద్యులకు ఆత్మీయ పురస్కారాలు, వెండి తెర తారలు, కళాకారులకు ప్రతిభాపురస్కారాలను ప్రదానం చేసారు. సత్యఇంటర్నేషినల్ ఘంటసాల పురస్కారాలను ప్రదానం చేసారు..తెలంగాణరాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, బీసీ కమిషన్ పూర్వ ఛైర్మెన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు,,వంశీరామరాజు,హనుమంతరాయశర్మ, శంకరనారాయణ, శశిబాల,దైవజ్ఞశర్మ,సుష్మ (మిసెస్ ఇండియా , మిసెస్ యూనివర్స్ ),వరదరాజు స్వామి(వెంకటేశ్వరస్వామి దేవాలయం) అతిథులుగా హాజరయ్యారు. అమరగాయకుడు ఘంటసాల సినీగీతాలను ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించి మంత్రముగ్ధులను చేసారు. పాత పాటల్లో మంచి సాహిత్యం ఉంటుందని నిర్వాహకుడు ఓంకార్ రాజు పేర్కొన్నారు.తెలిసిందిలే తెలిసిందిలే నెలరోజు నీ రూపు తెలిసిందిలే,ఇలాగే ఇలాగే సరాగమాడితే ,స్వప్న వేణివేదో సంగీతమాలపించే,నన్ను వదిలి నీవు పోలేవులే,కృషివుంటే మనుషులు రుషులవుతారు తదితర పాటలను గాయనీ గాయకులు ఆలపించారు. గాయనీ గాయకులు ప్రశాంతి, రామకృష్ణ తదితరులు సుమధురంగా సినీగీతాలను ఆలపించారు. బ్యూటీ కాంటెస్ట్ సుష్మ(మిసెస్ ఇండియా/మిసెస్‌యూనివర్స్)ను ఘనంగా సత్కరించారు.



# జె.సి.ఐ జూనియర్ ఛాంబర్స్ వారిచే సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలోని ఫంక్షన్ హాల్‌లో జె.సి.ఐ జూనియర్ చాంబర్స్ ఇంటర్నేషనల్ వారు హైదరాబాద్ ఫోనిక్స్ అనే ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. సైబర్ క్రైమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ప్రపంచపు అతి పెద్ద సమస్య సైబర్ క్రైమ్. అవి జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, నేరాలు జరిగిన తర్వాత ఏం చేయాలి అనే అనేక అంశాల మీద చాలా వివరంగా తెలియజేశారు. నేరం జరిగిన తరువాత కంగారు పడకుండా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. జె.సి.ఐ స్టూడెంట్‌కి సంబంధించి ఎన్నో రకాల ఫ్రీ ట్రైనింగ్స్‌ని నిర్వహిస్తున్నారు. దీంట్లో సెల్ఫ్ డెవలప్‌మెంట్ డిసిప్లేన్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్గనైజింగ్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, బిజినెస్ స్కిల్స్, అంటు అనేక కార్యక్రమాలను జెసిఐ వారు ఆర్గనైజ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ ఏడుకొండలు, జె.సి.ఐ ప్రెసిడెంట్ సువిధ, నీరజ్, భాస్కర్, నందకిషోర్, భావన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు సంబంధించి ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రాం కావాల్సిన వారు 8686458899 ఫోన్ నెంబర్‌లో నందకిషోర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

# హైదరాబాద్‌లో ఘనంగా రామాయణ కల్పవృక్షం మహోత్సవం



బంజారాహిల్స్,మేజర్‌న్యూస్ : హైదరాబాద్లో మూడు రోజుల పాటు జరిగిన రామాయణ కల్పవృక్షం మహోత్సవం కళలు, సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ విశేష స్పందన అందుకుంది. ఈ వేడుకలో సంగీతం, నృత్యం, కథనం, చర్చలు, కళా ప్రదర్శనలు, వరా వ్ల ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. లోక్సభ సభ్యుడు తేజస్వీ సూర్య ఉత్సవాన్ని ప్రారంభించి, రామాయణం సమకాలీన ప్రాముఖ్యతను వివరించారు.ప్రసిద్ధ నాట్యకళాకారిణి డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ రూపకల్పన చేసిన ఈ ఉత్సవంలో శంకరానంద కళాక్షేత్రం తక్కువేమి మనకు నృత్యనాటిక, విశాఖ హరి హరికథ ప్రదర్శన, కళాక్షేత్ర ఫౌండేషన్ శబరి మోక్షం నాట్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యశోదీప్ దేవధర్ వాల్మీకి రామాయణ శ్లోకాలపై, డీకే హరి డీకే హేమ రామసేతువు శాస్త్రీయ విశ్లేషణపై, అమృతాంశు పాండే ఇక్ష్వాకుల రాజధర్మంపై కీలక ఉపన్యాసాలు అందించారు.కళాకారులు మధు మేరుగోజు చేరియల్ చిత్రలేఖన వరా ప్, అనుషా నంబూరి ఫాబ్రిక్ పెయింటింగ్ వరా ప్ నిర్వహించారు. జేఎన్ మణిపురి నృత్య అకాడమీ తొలిసారిగా హైదరాబాద్లో మణిపురి రాస్ ప్రదర్శన ఇచ్చింది. రంజని-గాయత్ర సంగీత ద్వయం రామ - రాగా సంగీత ప్రదర్శనతో ఉత్సవానికి సమతభుయతి ఘట్టాన్ని అందించారు. ఈ మహోత్సవాన్ని శంకరానంద కళాక్షేత్రం, నాట్యరంభ, బృహత్ కల్చర్ క్రియేటివ్స్, భారత ప్రభుత్వ సంస్కృతి మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించారు. రామాయణ కల్పవృక్షం మహోత్సవం భారతీయ కళా వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించే వైభవమైన వేదికగా నిలిచింది.

# 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయాలి

## తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ పిలుపు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈనెల 7న హైదరాబాద్ మహానగరంలో జరుగనున్న లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని బీహెచ్ఈఎల్ తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ఎస్సీ కులానికి చెందిన 59 ఉప కులాల అందరికీ సమాన న్యాయం జరగాలనే సంకల్పంతో అలుపెరుగని పోరాటం చేస్తున్నరని,ఇటీవల సుప్రీంకోర్టు సైతం సమానత్వం కోసం వర్గీకరణ చేసుకోవడం న్యాయ సమ్మతమే అని తీర్పు చెప్పడం హర్షనీయం అని అన్నారు. ఈ సందర్భంగా మాదిగ డప్పుల మహా ప్రదర్శనకు లక్షలాదిగా మాదిగ ఉద్యోగులు సామాన్యులు, యువకులు భారీ ఎత్తున తరలివచ్చి, మాదిగ ఐక్యతను మాదిగ డప్పు వాయిద్య సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలనీ కోరారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మన మహా సాంస్కృతిక ప్రదర్శనను చూసి తక్షణమే వర్గీకరణ ప్రకటన ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బాయ్స్ టౌన్ హైస్కూల్ ప్లటీనం జూబ్లి ఉత్సవాలు




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని జహనూమాలో నున్న బాయ్స్ టౌన్ హైస్కూల్ ప్లాటినం జూబ్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బ్రదర్ సైని అలెక్స్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవవ్ వర్మ, గౌరవ అతిధులుగా మహమ్మద్ షబ్బీర్ అహ్మద్, సయ్యద్ మునావర్ హుస్సున్ తోపాటు బాయ్స్ టౌన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్. యేసు ప్రభారణ్ బాయ్స్ టౌన్ హై స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్. షోరెడ్డి , వైస్ ప్రిన్సిపాల్, రెవరెండ్ బ్రదర్. ఆంథోనీ రెవరెండ్ బ్రదర్. మోంట్‌ఫోర్ట్ సీబీఎస్ఇ ప్రిన్సిపల్ ఎడ్వర్డ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.పి.ఎస్.వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగను సత్కరించిన వర్కల సత్యనారాయణ-శివకుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడంపట్ల ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణలు మర్యాద పూర్వకంగా మందకృష్ణ మాదిగనుకల్సి శాలువాకపి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏస్సీ వర్గీకరణకోసం దశాబ్దాలపాటు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును మందకృష్ణ మాదిగకు ప్రకటించిదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏస్సీ వర్గీకరణను చేపట్టి,అట్టడుగులోనున్న ఏస్సీలకు తగిన న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.

# ముదిరాజులను బిసి-ఎ లో చేర్చాలి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సామాజికంగా వెనుకబడిన ముదిరాజుల అభివృద్ధి కోసం తమ సామాజిక వర్గం ను బి.సి - ఏ జాబితాలో చేర్చాలని ముదిరాజ్ చైతన్య వేదిక నాయకులు ఉప్పరి నారాయణ ముదిరాజ్ డిమాండ్ చేశారు . సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటు వంటి బి.సి.- డి నుంచి బి.సి . - ఏ లోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను , సామాజిక వెనకబాటు తనం , రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ, పండగ సాయన్న జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగింది. చిన్న రాములు ముదిరాజ్ గారు మాట్లాడుతూ, కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది కానీ కార్పొరేషన్ కి అరకొర నిధులు కేటాయించడం జాతిని అవమానించడమేనని కాబట్టి సర్కార్ జనాభా ఎక్కువగా ఉన్న మా జాతికి 2000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని వేదిక మీద నుండి కోరడం జరిగింది. డాక్టర్. వై. శివ ముదిరాజ్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట్ల పుష్పలత, లావణ్య, పండుగ రేణుక, కృష్ణ ముదిరాజ్, తాయప్ప, అశోక్ సంఘీభావం తెలుపుతూ వచ్చిన కుల పెద్దలు కుమార్, శ్రీనివాస్, లింగం, రాజేందర్, శ్రీహరి , నరసింహ, రాకేష్ శివ కుమార్, శివ,జగదీష్ , గణేష్, కృష్ణ, జగన్, రమేష్, మహేష్ ముదిరాజ్ గార్లకు వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఘనంగా వెల్ బేబీ షో కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా ఆదివారం ఏగ్జిబిషన్ సోసైటీ ,యశోద ఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో వెల్‌బేబీ షో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సోసైటీ ఉపాధ్యక్షులు నిరంజన్ అధ్యక్షత వహించారు. అనంతరం విజేతగా నిలిచిన బేబీల తల్లిదండ్రులకు బహుమతులు ప్రధానం చేశారు.

# పాలాభిషేకం...



మండల పేన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతా పూర్వకంగా పాలభిషేకం చేస్తున్న జిల్లా గ్రంధాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వర రావు చిత్రంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెళ్ళి సత్యం యదా వాసుదేవ్ : ము షీ రా ద్ మేజర్ న్యూస్



కాప్రా,మేజర్ న్యూస్..మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును అదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా ఎర్రవెల్లి ఫాం హౌజ్ లో మర్యాదపూర్వకంగా కలిసి తమ కూతురు వివాహానికి హాజరు కావాలని శుభలేఖ అందజేసి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి నీలంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్టానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణను నిర్లక్ష్యం చేసిన కేంద్రం జనం చెవుల్లో 'కమలం' పూలు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో.. ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదు ఆరోపించారు. ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృాఎష్టి సారించలేదు అని అన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టే. దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ.. రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదు అని అన్నారు. అంతా కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమే మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు అని అన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ.. తెలంగాణ అభివృాఎద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృాఎష్టకరం అన్నారు. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృాఎష్టకరం అని అన్నారు. ప్రకటించిన 50,65,345 కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత? రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? ప్రజల్లో ఎలా తిరుగుతారు? తన ప్రభుత్వం కూలిపోకుండా కాపాడుకునేందుకు మిత్రులని మచ్చిక చేసుకునేందుకే బీహార్, ఏపీ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారు. అన్ని రాష్ట్రాలు అభివృాఎద్ధి చెందినప్పుడే.. దేశం అభివృాఎద్ధి చెందినట్లు అనేది మోడీ ప్రభుత్వం గుర్తు ఎరుగకపోవడం బాధాకరం. గత పదేళ్ల మోడీ సర్కార్ పని తీరును చూసినట్లైతే ఇది కార్మిక, కర్షక, ప్రజా జాతి వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోంది అని అన్నారు.

# హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువులోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించుటకు చేపట్టే పనులను జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వాకర్స్ తో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువు లోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించుటకు జేసిబి రప్పించి తక్షణమే వ్యర్థాలను తొలగించమని సూచించారు. అదేవిధంగా చెరువు వలన దోమల నివారణ కొరకు డ్రోన్ ను తెప్పించి చెరువులో మందు చల్లించి, ఆయిల్ సీడ్ బాల్స్ ను చెరువులు లో వేయించారు. ప్రతి రెండు రోజులకు ఒకసారైనా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృాఎష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృాఎష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డివిజన్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృాఎషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై,సవతి తల్లి ప్రేమ చూపిన తెలుగు ఇంటి కోడలు : లోక్ దళ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఏదీ లేని అసలు ఉనికే లేని బీజేపీ కీ తెలంగాణ ప్రజలు 8పార్లమెంట్ సభ్యులను ఇస్తే, నేడు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ లొ మొండి చేయి చూపించిన కేంద్రాన్ని ఎండగట్టాలని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. వుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు విమర్శచించారు. ఆదివారం కేంద్రం బడ్జెట్ పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణాలో అసలు ఉనికే లేని బిజెపి కీ ప్రజలు 8మండి పార్లమెంట్ సభ్యులను ఇస్తే, ఇక్కడి అభివృాఎద్ధి కీ ఒక్కదూ శ్రమించక పోగా తెలుగు ఇంటి కోడలు, కేంద్ర ఆర్థిక మంత్రి సైతం తెలంగాణ అభివృాఎద్ధి కీ అడ్డుతగులు తూ, ఏఒక్క పథకానికీ సంబంధించి, తెలంగాణ రాష్ట్రానికి నిధులు విడుదల చేయకపోవడం మోడీ కక్ష సాధింపు చర్య గా ప్రజలకుమతాలు, కులాల మధ్యలో వై వశమ్యాలు పెంచుతూ, దేవుళ్ళపేరుతో, గుడుల పేరుతో మోడీ, చేస్తున్న మోసాలు ప్రజలకు అర్థం అవుతున్నాయని, కేంద్ర స్థాయిలో పేరుకున్న ఎస్సి,ఎస్టీ, బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు బర్తె చేశాకేకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు వెళ్లాలని లోక్ దళ్ డిమాండ్ చేసింది.

# నేడు శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నేడు జరువుకునే వసంత (శ్రీ) పంచమి సందర్భంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ సరస్వతి అమ్మవారికి ఉ.4.30 ని.లకు ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనతరము అర్చనలు, ఉ.8.00 గం.ల నుండి సామూహిక అక్షరాభ్యాసములు, అన్న ప్రాసనల కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ఈవో ఎన్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసములు నిర్వహించుకొనుటకు విచ్చేయు భక్తుల సౌకర్యాథము ఎలాంటి అసౌకర్యము కలుగకుండా టెంట్లు వేయడం, ప్రసాదములు, మంచినీరు వంటి ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



# ఆర్థిక వృద్ధి మధ్య క్రిప్టో వృద్ధికి బడ్జెట్ 2025 ఆశావాదాన్ని రేకెత్తిస్తుంది

## : జియోట్టస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్

హైదరాబాద్, మేజర్న్యూస్ :యూనియన్ బడ్జెట్ 2025 వర్చువల్ డిజిటల్ అసెట్స్ను నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ, ఆర్థిక వృాఎద్ధి, స్టార్ట్-అప్ల ప్రోత్సాహం, మరియు పన్ను ప్రయోజనాలపై దృాఎష్టి పెట్టడం క్రిప్టో వంటి కొత్త పెట్టుబడి వర్గాలకు మద్దతు ఇస్తుంది. పన్ను ప్రయోజనాల వల్ల డిస్పోజబుల్ ఇన్కమ్ పెరగడం డిజిటల్ అసెట్స్లో పెట్టుబడిని ప్రోత్సహించి, మార్కెట్ నమ్మకాన్ని పెంచుతుంది.క్రిప్టో పన్నులపై మరింత సౌలభ్యమైన నియంత్రణ విధానాన్ని ఆశిస్తూ, పాలసీ మేకర్లతో నిరంతర పరస్పర చర్య చాలా కీలకం. డిజిటల్ ఫైనాన్స్ మరియు బ్లాక్చెన్లో భారత్ను నాయకుడిగా తీర్చిదిద్దడంలో మేము మా పాత్ర పోషించేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాం అని జియోట్టస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అన్నారు.




# స్ఫూర్తి నింపిన స్లేట్ స్కూల్ 'సంపూర్ణత'..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః ది స్లేట్ స్కూల్ వార్షికోత్సవ సందడి రవీంద్రభారతలో జరిగింది. దిపింతి(అబిడ్స్),జయలక్ష్మి(కర్మన్ఘాట్), సునిత ,సింపుల్ దయమ,తెప్నాత్ వేడుకను నిర్వహించారు.బాలల సంపూర్ణ వికాసమే లక్ష్యంగా అన్నిరంగాల్లో అభివృద్ధిని 360 డిగ్రీల్లో మార్పును చూపే లక్ష్యంగా ది స్లేట్ స్కూల్లో విద్యాబోధన ఉంటుందనే అంశాన్ని బాలలు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో వివరించారు. పేరెంట్స్కు కూడా తమ బాలలకు విద్యాబుద్ధులు నేర్పించే కొన్ని మెళకువలను తెలియజేయడం విశేషంగా చెప్పవచ్చు. స్లేట్ ది స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై బాలలను అభినందించారు. బాలలను ,పేరెంట్స్కు శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో మల్లన్నస్వామి కళ్యాణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి శ్రీకృాఎష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ మల్లన్న స్వామి ఆలయం లో 'మల్లన్న స్వామి కళ్యాణం' భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. బోనాల సమర్పణ, గొలుసు తెంపుట తది తర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, స్వామివారి కల్యాణంలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు

# సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవం

## కాలనీకి అంకితం చేసిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాయి గణేష్ నగర్ కాలనీలో నిరంతర నిఘా కోసం త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. సాయి గణేష్ నగర్ కాలనీలో నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని ఆదివారం కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో గతంలో కోటి యాభై లక్షలతో ట్రంక్ లైన్ , రెండు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు .త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృాఎష్టికి వస్తే పరిష్కరించనున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రాజ్, ప్రధాన కార్యదర్శి నరసింహారాజ్, విజయ కర్ణాకర్ ,ఆసిఫ్ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియాల్ కిచెన్ రెస్టారెంట్ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , నాయకులు పోతుల రాజేందర్ ,సుబ్బారావు, బాలు, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకుని రావాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆకాంక్షించారు. ఆదివారం నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని జీకే కాలనీలో జరిగిన ఇండియన్ హైస్కూల్ వార్షికోత్సవ కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో తమ ప్రతిభను చూపిన పాఠశాల విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...విద్యార్థి దశ ఎంతో కీలకమై నదన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞా నాన్ని వినియోగించుకుని, తమ మేధోసంప త్తిని మరింత పెంచుకోవాలని ఆయన సూచించారు.విద్యతో పాటు క్రీడా, సాంస్కృతి తిక రంగాలలోనూ రాణించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడంతో విద్యార్థులలో మనోవికాసం, ఆత్మవిశ్వాసం మరింత పెంచుతుందని ఆ దిశగా తల్లిదండ్రు లు పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయా లని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో స్కూలు యాజమాన్యంతో పాటు కాంగ్రెస్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్,ఎస్ ఆర్ ప్రసాద్,సనాది శంకర్, ప్రభ, అర్వ రాజు, ఇందిర, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఎల్.ఆర్.నగర్‌లో ఇష్టానుసారంగా నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్, ఎల్.ఆర్.నగర్‌లో ఇష్టానుసారంగా అనుమతులను అతిక్రమించి స్థానిక చోటామోటా నాయకుల అండతో నిర్మాణాలను కొనసాగిస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేని నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రామిక నగర్ కాలనీ ముఖద్వారం ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రామిక్ నగర్ లో ఎమ్మెల్యే సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రామిక్ నగర్ కాలనీ ముఖద్వారాన్ని ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభిం చారు. అనంతరం కాలనీలో పాదయాత్ర చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకు న్నారు. శ్రామిక్ నగర్ కాలనీలో ఉన్న సుమారు 18 వందల గజాల స్థలంలో రాళ్లు గుట్టలు ఉన్నాయని, వాటిని తొలగించి కాలనీ అభివృద్ధికి పార్కు, కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని శ్రామిక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రామిక్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్ల వేళలా తన వంతు సహాయ సహకారం ఉంటాయని తెలిపారు. ప్రణాళికబద్ధంగా పార్క్ స్థలం అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోనార్ భాగ్యనందరావు, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, సాధిక్, సందీప్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మొహమ్మద్ గౌస్ భాయ్, అబ్దుల్ హమీద్, కొంతం శ్రీనివాస్ రావు, హేమంత్ కుమార్, అబ్దుల్ రెహమాన్, షేక్ కరీం, కొండయ్య, రాంరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

## కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ ఇడికిటి గోపాల్ చౌదరి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం విభజన చట్టంలోని అంశాలను అమలు చేయలేదు మన తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో రూపాయి తీసుకుంటే తిరిగి మనకి 42 పైసలు మాత్రమే నిధులు ఇవ్వటం చాలా దారుణం.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యత లేకపోవడం ఎంతో విచారకరం,మెట్రో రైలు ఫేస్ 2 కు మూసీ నది పునరుజీవన ప్రాజెక్టుకు,గ్రేటర్ హైదరాబాద్ అభివృఎద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని పిడికిటి గోపాల్ చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆకట్టుకున్న రుహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు

## చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నా రులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచి పూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగు తుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావిత రాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినం దించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శ నలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు



# జట్టుకు కబడ్డీ కిట్లను పంపిణీ

## చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : 71వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొనే రంగారెడ్డి జిల్లా జట్టుకు జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు .రంగారెడ్డి పురుషుల కబడ్డీ జట్టు ఫిబ్రవరి 4 నుండి 7 వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరుగే తెలంగాణ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొనున్నాది . ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ పోటీలో రంగారెడ్డి జిల్లా జట్టు నైపుణ్యత తో ఆడి జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు ఎం రవికుమార్, ప్రధాన కార్యదర్శి పి సుధాకర్ రెడ్డి, చంద్రమోహన్ ,ఈ రాజు, జి కృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ్, లింగం గౌడ్, గోపాల్ ముదిరాజ్ ,మద్ది చైతన్య రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.